# 12th BRICS Summit

November 16, 2020

# 12వ బ్రిక్స్ సదస్సు

నవంబర్ 16, 2020

1. అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు, రష్యా నిర్వహిస్తున్న బ్రిక్స్ సదస్సుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. "గ్లోబల్ స్టాబిలిటీ, షేర్డ్ సాక్యూరిటీ అండ్ ఇన్నోవేటివ్ గ్రోత్" అనే థీమ్‌తో 17 నవంబర్ 2020న జరిగే ఈ సదస్సును వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్నారు.

2. ఐక్యరాజ్య సమితి (యూఎన్) 75 వార్షికోత్సవం, కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో జరుగుతున్న ఈ 12వ సదస్సు సందర్భంగా, బ్రిక్స్ దేశాల (బ్రాజిల్, రష్యా, ఇండియా, చైనా, సాత్ ఆఫ్రికా) మధ్య సహకారం అలాగే ప్రపంచ పరిస్థితులకు సంబంధించిన కీలక అంశాలను నేతలు చర్చించనున్నారు. అదేవిధంగా బహుళపక్ష వ్యవస్థలో సంస్కరణలు, కోవిడ్ మహమ్మారి ప్రభావాన్ని తగ్గించడం, ఉగ్రవాద నిరోధం, వాణిజ్యం, ఆరోగ్యం, ఇంధనం మరియు ప్రజా సంబంధాల విషయంలో సహకారం వంటి అంశాలను కూడా చర్చిస్తారు.

3. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ చేపట్టనుంది, బ్రిక్స్ ఆవిర్భావం నుంచి భారత్ దీనికి అధ్యక్షత వహించడం ఇది మూడోసారి(2012, 2016 తర్వాత) అవుతుంది. అలాగే 2021లో జరిగే 13వ బ్రిక్స్ సదస్సును భారత్ నిర్వహించనుంది.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 16, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.